## నూతన కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యం

**- మేయర్ బి.వై.రామయ్య,ఎమ్మెల్యే కాటసాని**



**కర్నూలుమున్సిపాలిటీ,నవంబం10,ప్రభాతవార్త:** నగరంలో ఏర్పడిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై.రామయ్య,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం 19వ వార్డు మదర్ ల్యాండ్ నందు రూ.65లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర శివార్లలో అనతికాలంలోనే ఏర్పడినటువంటి అనేక కాలనీలకు అందుకు తగ్గట్టుగా అక్కడ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వారు స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నగరం పై చూపినటువంటి చిన్నచూపు కారణంగానే ఇప్పటికే ఎన్నో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని విమర్శించారు.ఈ ప్రభుత్వంలో అటువంటి సమస్య రాకుండా సిటీకి దూరంగా ఉన్నటువంటి కొత్త కాలనీలకు కూడా ఎప్పటికప్పుడు నీటి సరఫరా సౌకర్యంకాని,సీసీ రోడ్ల సదుపాయంకాని అనతికాలంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన బెల్లం మహేశ్వరరెడ్డి,రాష్ట్ర వీరశైవలింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్‌రెడ్డి,కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి,ఎంఈ శేషసాయి,డీఈఈ రవిప్రకాష్‌నాయుడు,ఏఈ జనార్దన్,ఇన్‌స్పెక్టర్లు రఫిక్,ఆర్.రాజు,నాయకులు అనిల్ కుమార్,బాబుల్‌రెడ్డి,లక్ష్మిపతి,తిరుపాల్,శ్రీనివాస్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం

**:- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కర్నూలు రూరల్,నవంబరు 10,ప్రభాతవార్త :** గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో సచివాలయం-1 పరిధిలో దిగువపాడు రోడ్డు,కొత్తపేట కాలనీ,బ్యాంక్ స్ట్రీట్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సుధాకర్‌కు మహిళలు,వృద్ధులు,అక్కచెల్లెమ్మలు ఘనస్వాగతం పలికి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంత నగదు వారి ఖాతాలో జమ అయిందో వివరించారు. అలాగే ఎమ్మెల్యే సుధాకర్‌కు కొంతమంది పెన్షన్ల గురించి,తాగునీటి కొళాయి కనెక్షన్ల గురించి సమస్యను చెప్పుకోగా తక్షణమే అక్కడున్న అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేవిధంగా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందకుంటే తన దృష్టికి తీసుకుని వస్తే ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలాగా చూస్తానన్నారు. వాలంటీర్లు వారి క్లస్టర్ పరిధిలో పెన్షన్ పంపిణీ,కుల ఆదయాత్రవీకరణ,పత్రాలతో పాటు మరేవిధమైన ధృవీకరణ పత్రాలు గానీ సచివాలయం నుండి పొందడానికి వాలంటరీలు మీకు సహాయం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

2లో

### అధికారుల పనితీరుపై..

## కలెక్టర్ అసంతృప్తి





**మిడుతూరు, నవంబర్10, ప్రభాతవార్త ;** ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వీధుల్లో మురుగునీరు, అక్కడక్కడడ గుట్టలుగా కనబడుతున్న చెత్త ఏం చేస్తున్నారు మీరంతా... గతంలో ఇదే పరిస్థితి కనబడితే పద్ధతి మార్చుకోండి అని హెచ్చరించాను. అయినా మీ పద్ధతుల్లో మార్పు లేదు. ఇలా అయితే మీపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలానీ సామూన్ అధికారుల పనితీరుపై అగ్గిమీద గుగ్గిలం అవుతూ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మండలకేంద్రమైన మిడుతూరులోని వెలుగు కార్యాలయం ఆవరణలో శుక్రవారం జగనన్నకు చెబుదాం స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గతంలో హెచ్చరించినా మీలో మార్పు లేదన్నారు. దీంతో మధ్యలో ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి జోక్యం చేసుకుంటూ సార్ చిన్న రిక్వెస్ట్.. నో ఫండ్ సార్ అనడంతో జిల్లా కలెక్టర్ అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు లేవనే మాటనే రాకూడదు. ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలి కానీ ఇలా బహిరంగంగా నిధులు లేవని మీరే నిర్ణయం తీసుకోవడం పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా మండల అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎందుకంటే స్పందన కార్యక్రమంలో చిన్నచిన్న విషయాలు మా వరకు వస్తున్నయని, ఆ సమస్యలు మీరు పరిష్కరించాల్సిన పరిస్థితి ఉన్నా మా వరకు తిరిగి వస్తున్నాయని, మీరు సక్రమంగా విధులు నిర్వహించడంలేదని అర్థమవుతుందన్నారు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి అవసరం ఉందన్నారు. ప్రతివారం, ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాల్లో స్పందన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ సమస్యలు ఎందుకు పరిష్కారం కావడంలేదని ప్రశ్నించారు.. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మండలస్థాయి అధికారులు, ప్రతి అంశాన్ని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండలానికి సంబంధించిన అధికారులు సరిగా పనిచేయడంలేదని ఆరోపణలు ఉన్నాయని, అందువల్ల సమస్యలు పరిష్కారంకాకుండా తిరిగి తమ వద్దకే రావడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజల్లో అసంతృపిత పెరుగుతుందన్నారు. నాడు నేడు కింద పనులు చేపట్టిన పాఠశాలల్లో నిర్మాణ పనులు, విద్యార్థుల ఉత్తీర్ణ శాతంపై ప్రత్యేక దృష్టి సాధించాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో మండలస్థాయి నుంచి 117 దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పుల్లయ్య, ఆర్డీఓ దాసు, రూరల్ సీఐ విజయభాస్కర్, ఎస్ఐలు జగన్‌మోహన్, ఓబులేష్, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి, జెడ్పీటీసీ పర్వతయుగంధర్‌రెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, సింగల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షులు తుపాకుల నభిరసూల్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల

## నన్ను ఓడించడం తిక్కారెడ్డి తరంకాదు

**:-రెండుసార్లు ఓడించినా బుద్దిరాలేదు**

**:-చంద్రబాబు ష్యూరిటీలను ప్రజలు నమ్మరు**

**:-ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**



**పెద్దకడబూరు,నవంబర్ 10,ప్రభాతవార్త:** టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి రోజు ఊరూరా తిరుగుతూ బాలనాగిరెడ్డిని ఓడిస్తానంటూ ప్రచారం చేసుకుంటున్నారనితనను ఓడించడం తిక్కారెడ్డి తరంకాదని రెండుసార్లు తనచేతిలో ఓడిపోయినా బుద్దిరాలేదని మూడోసారి కూడా తనచేతిలో తిక్కారెడ్డికి ఓటమి తప్పదని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు.శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఏపికి జగనన్నే ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమాన్ని స్థానిక షాధిఖానా నందు గృహ సారథులకు,బూత్ ఇంఛార్జ్‌లకు,వాలంటీర్లకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు భారీసంఖ్యలో హాజరయ్యారు.అంతకుముందు బైక్‌ర్యాలీ నిర్వహించి పార్టీజెండాను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఏపికి జగనన్నే ఎందుకు సిఎం కావాలి అనేదానిపై గత నాలుగున్నరేళ్ళ కాలంలో వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి వివరించాలని,చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు తెలపాలన్నారు.

2లో

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్‌టిఆర్ : మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, నవంబరు 10, ప్రభాతవార్త:** వెలుగోడులో తెలుగుగంగ జలాశయం ఏర్పాటు చేసి రైతులు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో ఎన్‌టిఆర్ నూతన విగ్రహావిష్కరణ చేశారు. రైతులు రెండుకార్ల పంటలు సుభిక్షంగా పండేందుకు పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ నుండి వెలుగోడు రిజర్వాయర్ ఏర్పాటు చేసి రైతులు సుభిక్షంగా పంటలు పండించుకునే విధంగా ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. రైతులు సంతోషంగా ఉన్నారంటే ఎన్‌టిఆర్ ఏర్పాటు చేసిన వెలుగోడు జలాశయం వల్లనే రెండుకార్లు పంటలు పండి రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం వైకాపా అధికారంలోకి వచ్చాక నాలుగున్నర సంవత్సరాలు ఖరీఫ్ పంటలు గట్టెక్కెందుకు కష్టంగా మారిందన్నారు. జలాశయంలో నీరు కడపకు తరలించేందుకు ఎమ్మెల్యే శిల్పా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గతంలో జలాశంలో 3 టిఎంసిలు నీరున్నప్పుడు ఏ ఒక్కరైతు నష్టపోరాదు అన్న ఉద్దేశ్యంతో తెలుగు గంగ కాల్వకు నీరు విడుదల చేసి రైతులకు రబీలో పంటలు పండించామన్నారు. ప్రస్తుతం జలాశయంలో 7.50 టిఎంసిలు నీరు ఉన్నా రెండవ పంటకు ఏమో ప్రస్తుతం సాగుచేస్తున పంటలు గట్టెక్కాలంటే కష్టంగా మారిందని పేర్కొన్నారు. జలాశంలో నీరు రైతులకు నీరు ఎందుకు ఇవ్వడం లేదని బుడ్డా శిల్పాను ప్రశ్నించారు. ఎలాంటి తప్పు చేయకున్నా అక్రమ కేసులు పెట్టి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టుచేసి 54 రోజులు జైలులో పెట్టారని ఇది కక్షపూరిత రాజకీయం అని అన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో టిడికి ఓట్లు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల మనోహర్ చౌదరి, బండి శ్రీనివాసులు, పిట్టం రామకృష్ణారెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, వెంగళ్‌రెడ్డి పేట శ్రీనివాసులు, బైరెడ్డి సుబ్బారెడ్డి, జాకీర్ ఖాన్, అన్వర్‌ఖాన్, మదుభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**నంద్యాల క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల వ్వవుంచిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని బొమ్మలసత్రం వద్దగల ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేయుచున్న టపాకాయల విక్రయ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. టపాకాయ విక్రయదారులకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రమాదాలకు తావులేకుండా భద్రత ప్రాంతంలో విక్రయాలు చేయాలని అదేశించారు. గత సంవత్సరంలో జరిగిన లోపాలు మళ్లి పునరావృతం కాకుండా లైసెన్స్ కలిగిన దుకాణాదారులు మాత్రమే బానసంజా విక్రయాలు చేయాలన్నారు. భద్రత ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకొని చట్టం సూచించిన నిబంధనలు జాగ్రత్తగా పాటించాలి. నీరు ఇసుక అగ్నిమాపక సామాగ్రిని తప్పని సరిగా టపాసుల దుకాణంలో సిద్దంగా ఉంచుకోవాలి. అనుమతులు లేని షాపులపై తగు సమాచారం 100112కు అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్బీ డిఎస్పీ జెవి సంతోష్, ఫైర్ డిపార్టుమెంటు అఫీసరు యోగేశ్వర్‌రెడ్డి, సిఐ ప్రభాకర్‌రెడ్డి, సిఐ నరసింహులు, ఇస్మాయిల్, సూర్యమౌళి తదితరులు ఉన్నారు.



## ఈవీఎంల మాక్ పోల్ పూర్తి - కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, నవంబర్ 10, ప్రభాతవార్త :** స్థానిక కలెక్టరేట్ ఈ.వి.యమ్ గోడౌన్‌లోని మొదటి అంతస్తులో జరుగుతున్న ఈవీఎంల మాక్ పోల్ ప్రక్రియ నేటితో పూర్తి అయిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఈ.వి.యమ్ గోడౌన్‌లోని మొదటి అంతస్తులో జరిగిన మాక్ పోల్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ విజయవంతంగా పూర్తి చేసినందుకు 16 మంది బెల్ కంపెనీ ఇంజనీర్లను ఆమె అభినందించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలియజేశారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ విజయవంతంగా పూర్తి చేసినందుకు 16 మంది బెల్ ఇంజనీర్లను, డిఆర్ఓ కే.మధుసూదన్ రావు, ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకప్ నోడల్ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళిని కలెక్టర్ అభినందించారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్లకు సంబంధించి



ఎఫ్ఎల్‌సీ కార్యక్రమం పూర్తయిందన్నారు. ఇందులో పార్లమెంటుకు సంబంధించి 2741 కంట్రోల్ యూనిట్లు, 3355 బ్యాలెట్ యూనిట్లు, 3293 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 2740 కంట్రోల్ యూనిట్లు, 3354 బ్యాలెట్ యూనిట్లు, 3300 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఒక్కొక్క ఈవీఎంలో 1200 ఓట్లు వేసే మిషన్లు 55, వెయ్యి ఓట్లు వేసే మిషన్లు 110, ఐదు వందల ఓట్లు వేసే 110 మిషన్లలో మాక్ పోల్ వేసే ప్రక్రియ కూడ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు, జిల్లా రెవిన్యూ అధికారి కె. మధుసూ దన్ రావు, ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ (ఫస్ట్ లెవెల్ చెకప్) నోడల్ అధికారి మరియు జిల్లా పంచా యతీ అధికారి నాగరాజ నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారధిని మరోసారి ఆశీర్వదించండి

**నందవరం, నవంబరు 10, ప్రభాతవార్త:** వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీకి ముఖ్యమంత్రి అయిన తరువాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడ అనుసరిస్తున్నాయని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించేలా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన నందవరం-2 సచివాలయంలో వైసీపీ మండల అధ్యక్షులు జె శివారెడిగౌడ్ ఏర్పాటు చేసిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్య క్రమాన్ని ప్రారంభించారు. మొదటగా పార్టీ జెండాను అవిష్కరించి సచివాలయ పరిధిలో వివిధ పథకాల కింద లబ్ధిపొందిన లబ్ధిదారులు ఎంతమంది వారికి ఎంతమొత్తం డబ్బులు అందాయి తదితర అంశాల వివరాల బోర్డును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య కేంద్రాలు, ఉన్నత విద్యకోసం నాడు నేడు కింద పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం స్కూల్, జగనన్న చేదోడు పథకం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈఅమలు చేసిన పథకాలు అందుకున్న



ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వీటిని ప్రజలకు అర్థమయ్యేలా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు వివరించాలన్నారు. గత ప్రభుత్వం ఎన్నికలకు మాజీ ఇచ్చిన హామిలు ఎంతమేరకు రైతు నేరవేర్చారు. జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన హామిలు ఎంతవరకు నేరవేర్చారు అనేది ప్రజల నుంచి సేకరించాలన్నారు. ప్రతిఒక్కరి ఇంటికి అర్థమయ్యేలా వివరించి జగనే వారితో గృహసారథులు వాలంటీర్లతో కలిసి లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి వారి నుండి అభిప్రాయాలు సేకరించారు. ఈకార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, నందవరం సర్పంచ్ తోట సావిత్రి, జడ్పీటిసి నిఖీల్ చక్రవర్తి, ఎంపిడిఓ దశరథరామయ్య, ఎంఆర్ఓ నిత్యానందరాజు, ఈఓపిఆర్డీ ఈశ్వరయ్యస్వామి, ముగతి వీరుపాక్షిరెడ్డి, సోమలగూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, కనకవీడుపేట శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, ఎల్లాగౌడ్, దత్తాత్రేయగౌడ్, మీసాల సంపత్‌గౌడ్, బసవరాజ్ గౌడ్, వార్డు మెంబర్లు, రామాంజనేయులు, కురువ సుగురప్ప, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీసులు భార్గవ్, మల్లేష్‌రాజు, ఎంపిటిసిలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి

## ఓటమి భయం పట్టుకుంది

**మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి**

**కోవెలకుంట్ల, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజాభిమానాన్ని కోల్పోయిందని దీంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని ఓడిపోతామన్న భయంతో జగన్‌కు పిచ్చిముదిరిపోయి పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి మొదలుకొని మాజీ ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి అరోపించారు. శుక్రవారం కోవెలకుంట్ల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో పోలీసులు, వైసీపీ నాయకులకు తొత్తులుగా మారరని వారు చెప్పినట్లు టిడిపి నాయకులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారన్నారు. టిడిపి పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ న్యాయ పోరాటం చేస్తుందని కార్యకర్తలు ఏవరు అధైర్యపడవద్దని మాజీ ఎమ్మెల్యే బిసి భరోసా ఇచ్చారు. గ్రామాల్లో అధిపత్యం కోసం వైసీపీ నాయకులు, టిడిపి కార్యకర్తలను వేధిస్తున్నారని టిడిపి కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి ఇష్టానుసారంగా దుర్భాషలాడడం ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించడం, రౌడీషీట్ తెరుస్తామని బెదిరించడం జరుగుతుందని తమ పద్దతి మార్చుకోవాలని ఆయన పోలీసులకు హితువు పలికారు. తమ ప్రభుత్వ హయాంలో ఎన్నడు అక్రమ కేసులు బనాయించలేదని, ఏవరిని వేధించలేదని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజాభిమానాన్ని కోల్పోయిందని ఓటమి భయం పట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌కు పిచ్చి ముదిరిపోయిందని ఆయన ఏద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధిస్తుందని బిసి జనార్ధన్‌రెడ్డ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోవెలకుంట్ల మండలం నుండి వచ్చిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



## అర్జీదారుడికి అర్థమయ్యే రీతిలో నాణ్యతతో కూడిన ఎండార్స్‌మెంట్ ఇవ్వండి

**- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**ఆదోనిలీగల్, నవంబర్10, ప్రభాతవార్త;** అర్జీదారుడికి అర్థమయ్యే రీతిలో అర్జీదారులు పెట్టుకున్న అర్జీకి నాణ్యతతో కూడిన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సిల్వర్‌జూబ్లీ హాల్లఓ ప్రజా సమస్యల పరిష్కారవేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్‌నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు సంబంధిత అధికారులు ఎలా అంటే అలా ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వకుండా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వాలన అప్పుడే రీ ఓపెన్ కేసుల శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అర్జీల్లో రెవెన్యూకి సంబంధించి మిగులు భూమి, అడంగల్ కరెక్షన్స్ లాంటి పరిష్కారమయ్యే చిన్న చిన్న సమస్యలకు కూడా అర్జీదారులు జిల్లాకేంద్రమైన కర్నూలుకు వచ్చి మరీ అర్జీలు చేస్తున్నారని, ఇక్కడ మీ పరిధిలో పరిష్కారమయ్యే వాటికి ఇక్కడే పరిష్కారం చేయాలని, పరిష్కారం చేయలేని వాటికి ఎందుకు చేయలేకపోతున్నారనేది కూడా స్పష్టంగా ఎండార్స్‌మెంట్‌లో వివరించాలన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన టిడ్కో ఇళ్లల్లో మూడు నెలల నుంచి కరెంట్ బిల్లులు కట్టలేదని, వారి ఇళ్ల వద్దకు వెళ్లి కరెంట్ కనెక్షన్ కట్ చేస్తున్నారని మీడియా ప్రతినిధులు స్పందనలో జాయింట్ కలెక్టర్ దృష్టికి

2లో



## ఎల్లెల్సీనీటిని జీడీపీకి 104 క్యూసెక్కులు మళ్లింపు

**గోనెగండ్ల నవంబరు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుంగభద్ర దిగువ కాలువ నుండి గాజులదిన్నె ప్రాజెక్టులోకి 104 క్యూసెక్కుల నీటిని మళ్లించినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఎల్లెల్సీ నీటిని గాజులదిన్నె ప్రాజెక్టుకు మళ్లించిన నీటిని ఎస్ఇ రెడ్డి శేఖర్‌రెడ్డి పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ నుండి నీటిని విడుదల అయ్యే వరకు గాజులదిన్నె ప్రాజెక్టుకు మళ్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఎల్లెల్సీ నీటిని తాగు నీటి కోసం విడుదల చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇఇ శైలేశ్వరరెడ్డి,డీఇ లక్ష్మణ్ కుమార్,ఎఇ ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు మంచి చేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**- ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**



**పత్తికొండ,నవంబరు 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని వర్గాలకు మంచి చేసే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని 2024 ఎన్నికల్లోనూ గెలవాల్సిన అవసరం ఉందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం సాయంత్రం పత్తికొండలో పండుగలా వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ది గురించి అవగాహన కల్పించారు. టిడిపి అధినేత చంద్రబాబు మోసాలపై వివరించారు. వార్డు కన్వీనర్లు,గృహసారథులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వచ్చిన మార్పులను వివరించారు. మరోసారి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు.

## రామ్‌కుమార్ కురువకు అనుకూలంగా కోర్టు తీర్పు

**కర్నూలుమున్సి పాలిటీ, నవంబం10, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలంకు వచ్చి వెళ్లే కురువ భక్తులకు నిత్యాన్నదానం చేయుటకుగాను దేవస్థానం వారు 3/6/1995నా శ్రీశైలం నందు 75 సెంట్ల స్థలాన్ని అఖిల భారత కురువ వంశ నిత్యాన్నదాన సత్రం(రిజిస్టర్ నంబర్ 127/89) వారికి స్వాధీనపరచడమైంది. భక్తులైన కురువ కులస్థులు తమ తమ కష్టార్జితంతో కూడబెట్టుకున్నటువంటి డబ్బులతో 67రూమ్‌లు కట్టి నిత్యాన్నదానం జరుపుతున్నారు. కాని కురువ కులస్థులైన కొందరు తమ స్వార్థం కొరకు 2006 సంవత్సరంలో కురువల ఆరాధ్యదైవమైన బీరప్ప పేరు పై బీరప్ప సదన్(రిజిస్టర్ నంబర్ 457/2006) మార్చి సర్వంవారై కార్యకలాపాలు జరుపుతున్నారు. ఇది కురువ కులస్థులకు అంతుపట్టడంలేదు. ఇది సరియైన పద్ధతికాదని అన్యాయమని దీని పై వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నటువంటి శ్రీ టి.రామ్‌కుమార్ మరియు ఈసీ మెంబర్ కె.వాడాల నాగన్న(లేట్) వాదులుగా కురువ వంశ అన్నదాన సత్రం ద్వారా(రిజిస్టర్ నంబర్ 127/89)న్యాయం కొరకు ఆత్మకూరు కోర్టును ఆశ్రయించడం జరిగింది. దాదాపు 20 సంవత్సరాలు వాదోపవాదాలు జరిగిన పిమ్మట 5/7/2023న ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వారు బీరప్ప సదన్ వారు వేసిన అప్పీల్ దావా కేసును కొట్టివేసి శ్రీ టి.రామ్ కురువ వంశ నిత్యాన్నదాన సత్రం వారికి అనుకూలమైన తీర్పు ఇవ్వడమైంది. కావునా మన కులసంఘ సభ్యులకు అనుకూలంగా తీర్పు వచ్చినందున సదరు సత్రంను స్వాధీనం చేసుకుని ముందుకు వెళ్లుటకు మన కులసంఘ సభ్యులకు పత్రికల ద్వారా తెలియపరచడమైంది.

## ఫ్యామిలీ వైద్యవిధానంతో ఇంటి ముందరికే వైద్యసేవలు

**అవుకు, నవంబం10, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని 2వ సచివాలయ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ విధానంను డాక్టర్ టి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు రక్తపోటు, డయాబెటిస్, క్యాన్సర్, గుండెకు సంబంధిన వ్యాధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు, చిన్న పిల్లలకు మరియు బెడ్ పై ఉన్న పేషెంట్లకు చికిత్స అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్యశ్రీలో ఉన్నటువంటి ఆసుపత్రుల యందు చికిత్స పొందిన రోగులను తిరిగి పరిశీలించి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఇటువంటి అమూల్యమైన, విశిష్ట కలిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 138 మంది సాధారణ వ్యాధిగ్రస్తులకు, ముగ్గురు గర్భిణీ స్త్రీలకు, ఇద్దరు బాలింతలకు, 67 మంది రక్తపోటు, 20 మంది డయాబెటిస్ ఉన్న వారికి మరియు ఇద్దరు బెడ్ పై ఉన్న వారికి చికిత్స అందించి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి కుటుంబ డాక్టర్ వైద్యవిధానం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు రక్తహీనత నివారణతో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల గురించి వారి ఆహార నియమాల గురించి ప్రధాన మంత్రి వైద్య వందనం యోజన, జనని సుఖీభవ, జనని శిశు సంరక్షణ కార్యక్రమం, వ్యాధి నిరోధక టీకాలు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాల గురించి క్షయ మరియు కుష్ఠు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొల్ల ఫర్హానా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల్ సాహెబ్, దానమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయం - ఎంపిపి బుగ్గన

**బేతంచెర్ల, నవంబం10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోను తిరిగి జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు. శు క్రవారం సిమెంట్‌నగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన, నగర పంచాయతీ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయ వీధిలోను శ్రీనగర్ కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమలవుతున్న సంక్షేమ పథకాల బ్యానర్లను ఆవిష్కరించడం జరిగింది. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అమలుచేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని వారన్నారు. వృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు, మహిళలకు చేదోడు, చేయూత, విద్యార్థులకు అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, రైతులకు రైతుభరోసా, రాయతీ పై యంత్రాలు, పరికరాల పంపిణీ, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. అదే విధంగా సామాజిక వర్గాలకు వారి వారి అసవరాలకు తగ్గట్లుగా సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇక నియోజకవర్గానికి వస్తే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విద్యా సంస్థలను, వైద్యశాలలను నూతనంగా నిర్మించి ఆధునిక హంగులతో విద్య, వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అలాగే జాతీయ రహదారి 340బీ బేతంచెర్ల నుండి ఇతర పట్టణాలకు వెళ్లే ప్రతి రహదారి డబుల్ రోడ్డుగా మార్చడం జరిగింది. అలాగే రైతుల కోసం ముఖ్యమంత్రి చేతుల మీదుగా డోన్, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 77 చెరువులను నీటితో నింపడం జరిగిందని వారన్నారు. ఇంకెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నా ప్రస్తుతం ఉన్నవాటిని కొనసాగించాలన్నా తిరిగి జగనన్ననే ముఖ్యమంత్రి కావాలన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని వారు కోరారు. ఆయా కార్యక్రమాల్లో వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి, గూని నాగరాజు, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్, జస్వంత్, చంద్రశేఖర్‌రెడ్డి, యాకోబు, అధిక సంఖ్యలో నా యకులు, కార్యకర్తలు, ఆయా సచివాలయాల సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే సిఎం ఎందుకు కావాలంటే..!

**హొళగుంద, నవంబరు 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు జగనే సిఎం ఎందుకు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పార్టీ పరంగా రెండు కార్యక్రమాలు చేపట్టాలని సిఎం జగన్ ఆదేశించారని వైసిపి సర్పంచ్ చలవాది రంగమ్మ,ఎంపిపి తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీవుల్లా, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, వైసిపి సీనియర్ నాయకులు శేషప్ప, జెసిఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున, వైస్ ఎంపిపి హనుమప్పలు వాలంటరీలు, సచివాలయ సిబ్బందితో శుక్రవారం సచివాలయం-1లో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగనే కావాలనే కార్యక్రమాన్ని పార్టీ పరంగా వాలంటరీలు, పార్టీ నేతలకు ఇంటింటికి తిరిగి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజల్లోకి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించాలని వారు సూచించారు. గడపగడప కార్యక్రమానికి అదనంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు నేతలంతా ఇంటింటికి తిరిగి సిఎం జగన్ చేపట్టిన కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జగన్ పాలనలో ప్రజలందరు సుభిక్షంగా ఉన్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన జగన్‌మోహన్‌రెడ్డి పాలన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, వాలంటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి..

**కోసిగి, నవంబరు 10, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నవంబరు 11వ తేదీన హైదరాబాద్‌లో జరగబోయే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఎంఆర్‌పిఎస్ నాయకులు దుర్గప్ప, సామేల్, నాగరాజు, వందగల్లు నరసింహులు, ప్రకాష్, ఈరన్నలు కోరారు.. ఈ మేరకు శుక్రవారం రాత్రి కోసిగి నుండి హైదరాబాద్‌కు ఎంఆర్‌పియస్ దళం కదిలింది.. ఈ సందర్భంగా ఎంఆర్‌పియస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ లక్ష్యసాధన అనేది మాదిగ, ఉపకులాల సుదీర్ఘ కాల ఆకాంక్ష అని పేర్కొన్నారు.. దేశంలో ఉన్న అన్ని ఉపకులాల వారికి అన్ని రంగాల్లో లబ్ది చేకూరేందుకే ఈ ఉద్యమం యొక్క లక్ష్యమన్నారు.. జనాభా ప్రాతి పథకాన ఎస్సీల్లోని అన్ని కులాలకు పంచాలన్నదే ఎంఆర్‌పిఎస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.. తద్వారా విద్య ఉద్యోగ సంక్షేమం రాజకీయ రంగాలల్లో కూడా అందరికి సముచిత స్థానాలు లభిస్తాయన్నారు.. దీని కోసం ఎంఆర్‌పియస్ ఉద్యమం ఆవిర్భవించిందని, గత 29 ఏళ్లుగా వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తోందని గుర్తు చేసారు.. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభకు వేలాది మాదిగలు తరలి రావాలని పిలుపు నిచ్చారు.. అనంతరం కోసిగి నుండి సుమారు రెండు వందల మంది మహాసభకు తరలి వెళ్లారు..

## ఎమ్మెల్యే కాటసానికి
## దుర్గా భోగేశ్వర కార్తీక మాస ఆహ్వాన పత్రిక

**గడివేముల, నవంబర్10, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో గల దక్షిణకాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో కార్తీకమాస మహోత్సవములను పురస్కరించుకుని ఆహ్వాన పత్రికను ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ఐ.సునీల్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తలు శుక్రవారంనాడు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ దుర్గా భోగేశ్వరస్వామిని దర్శించుకోవాలని, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై పొదుపు
## మహిళలకు అవగాహన

**బేతంచెర్ల, నవంబం10, ప్రభాతవార్త:** పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో గల పొదుపు మహిళలకు మహిళా పోలీస్ అరుణ, వీవోఏ సుశీలమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించడం జరిగింది. ఫోన్ల ద్వారా సైబర్ నేరస్థులు నంబర్లు వచ్చాయని మీ అకౌంట్ వివరాల ఓటీపీలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తారని అట్టి ఫోన్ కాల్స్ పట్ల మోసపోవద్దని ఆమె తెలిపారు. అలాగే చిన్న చిన్న విషయాలకు గొడవలుపడి కుటుంబాలకు ఇబ్బందులు తెచ్చుకోవదని హితవు పలికారు. ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఆన్‌లైన్ షాపింగ్ చేయడంలోకాని, ఏటీఎంల వద్ద నగదు డ్రా చేసేటప్పుడుగాని అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు నిర్వహించవద్దని అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. అలాగే పలువురు సైబర్ నేరగాళ్లు ఆభరణాల పేరుతో ఎర వేసేందుకు ఆశ చూపుతారని అలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని ఏదైనా అలాంటిది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామానికి నూతన విద్యుత్ పోల్స్ మంజూరు

**మంత్రాలయం, నవంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామానికి నూతన విద్యుత్ పోల్ స్ మంజూరయినట్లు వైసిపి యువజన నాయకులు విఖ్యాత్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. గ్రామంలోని పలు కాలనీల్లో విద్యుత్ పోల్ స్ మరమ్మత్తులకు గురై ప్రమాదకరంగా మారడంతో నూతన విద్యుత్ పోల్ స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఇందులో భాగంగానే గ్రామానికి ప్రభుత్వం నూతన పోల్ స్‌ను మంజూరు చేసిందన్నారు. త్వరలోనే మర్మత్తులకు గురైన పోల్ స్‌ను తొలగించి నూతన పోల్ స్‌ను వేస్తామన్నారు. గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## అర్జీదారుడికి అర్థమయ్యే రీతిలో నాణ్యతతో కూడిన ఎండార్స్‌మెంట్ ఇవ్వండి

**(మొదటి పేజీ తరువాయి)** తీసుకొని రాగా అటువంటి సమస్యలపై తగిన చర్యలు తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొలుత స్పందన కార్యక్రమం కంటే ముందు అర్జీలు నమోదు చేసే కేంద్రాన్ని పరిశీలిస్తూ అర్జీదారుడు ఇచ్చిన అర్జీకి సంబంధిత విభాగం కింద తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎన్‌రోల్‌మెంట్ ఆపరేటర్‌లకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, ఆదోని తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీఓ గీతావాణి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి)** కొత్తపేట కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ, ఎంపిడిఓ ఆజాంఖాన్, గార్గేయపురం సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఎంపిటిసి జ్యోతిలత, కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, గార్గేయపురం సచివాలయ కన్వినర్లు ఆర్ ఏసేపు, టి సురేష్, నందనపల్లె మజీదు, వెంకటేశ్వర్లు, ఉల్చాల గ్రామసర్పంచ్ విద్యాసాగర్, రవిశాస్త్రి, గోవర్ధన్, మల్లె శివుడు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## నన్ను ఓడించడం తిక్కారెడ్డి తరంకాదు

**(మొదటి పేజీ తరువాయి)** టిడిపి, జనసేన నాయకులు ఎంతమంది కలిసి వచ్చినా మేము సింగిల్‌గానే వస్తామని మరో 20 సం.లు జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా ఉంటారన్నారు. వైసిపి చేసిన అభివృద్ధి టిడిపి నాయకులకు కనిపించడం లేదని జగన్ పాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చంద్రబాబు ఎన్ని ష్యూరిటీలు ఇచ్చినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎద్దేవా చేశారు. అక్రమాలు, మోసాలు చేయడం తమ కుటుంబానికి తెలయదని పేదవారికి సహాయం చేయడం మాత్రమే మాకు తెలుసని అందుకనే తమ కుటుంబం అంతా ప్రజా ప్రతినిధులుగా ఉన్నారన్నారు. తిక్కారెడ్డి తనపై పసలేని ఆరోపణలు మానుకొని ముందు సీటు తెచ్చుకోవాలని చురకలింటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పురుషోత ్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి, సర్పంచ్ రామాంజినేయులు, ముక ్కరన్న, అర్లప్ప, చంద్రశేఖర్‌ఆచారి, జాము బ్రదర్ స్ వివిధ గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## చంద్రబాబు మోసాన్ని వివరిస్తాం..

**తుగ్గలి, నవంబరు 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థను చిన్నా భిన్నం చేసిన చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థను ఎలా గాడిలోపెట్టారు ప్రజా రంజకంగా ప్రతి ఇంటికి మేలు జరిగేలా పరిపాలిస్తున్నారనే విషయాలను వెల్లడించి రాష్ట్రానికి ఎంత అవసరమో ప్రజలకు తెలియజేస్తామని మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, సచివాలయం మండల అధ్యక్షుడు హనుమంతు, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు జగన్నాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గిరిగెట్ల గ్రామ సచివాలయం నందు ఆ గ్రామ సచివాలయ కన్వినర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రామా ంజనేయులు, రంగయ్యతో కలిసి ఏపికి జగనే ఎందుకు సిఎం కావాలంటే..(వై ఏపి నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని ప్రారంభించి కిట్లను అందచేశారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ వద్ద వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన తీరును ఈ కార్యక్రమం ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాడు-నేడు ద్వారా అహ్లాదకరమైన పాఠశాలను తీర్చిదిద్దడంతో పాటు విద్యకు కొనసాగించేందుకు అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వైద్యం కోసం ఆరోగ్యశ్రీతో పాటు సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక చేయూతతో పాటు అనేక పథకాలు డిబిటి, నాన్ డిబిటి ద్వారా ప్రజలకు అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంరెడ్డి, బసిరెడ్డి నునసరాల గోపాల్‌రెడ్డి, లంకాయపల్లె హనుమంతు, వడ్డే వెంకటరాముడు, సీనియర్ మేటీ హనుమంతు, హనుమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతుకు ఇచ్చిన పొలాలను చూపించండి కలెక్టర్ గారూ....

**మిడుతూరు, నవంబర్10, ప్రభాతవార్త;** రైతుకు పట్టాపాసు పుస్తకాలు మంజూరు చేశారే గానీ వాటికి సంబంధించిన పొలాలు ఇంతవరకు చూపకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, వెంటనే సమస్యను జిలాల కలెక్టర్ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంలకేంద్రమైన మిడుతూరులో స్పందన కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ జిలానీ దృష్టికి సీపీఎం నాయకులు తీసుకెళ్లారు. 1996 సంవత్సరంలో మిడుతూరు గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీలకు చెందిన 46 మందికి అలగనూరు గ్రామ పరిధిలో పొలాలు కేటాయిసూత సంబంధిత పదాలు రెవెన్యూ అధికారులు మంజూరు చేశారు. అయితే ఇ ప్పటివరకు వారికి పొలాలు చూపించలేదని సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళాలర్రు. ఈ సమస్యను అధికారులు దృష్టికి తరచుగా తీసుకెళ్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదని వారన్నారు. ఈ పట్టా పాసు పుస్తకాల ద్వారా సంబంధిత రైతులు బ్యాంకులో రఊాలు, సబ్సిడీ కింద విత్తనాలు తీసుకోవడం జరిగిందన్నారు. కనుక పేదవారిని దృష్టిలో పెట్టుకొని వారికి చెందాల్సిన భూములు చూపించి ఆదుకొని న్యాయం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ విషయంపై విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

## 14 నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం - గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్

**బనగానపల్లెరూరల్, నవంబం10, ప్రభాతవార్త:** ఈనెల 14వ తేది నుంచి 25వ తేది వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ శుక్రవారం తెలిపా రు .ఈ మేరకు నవంబర్ 14వ తేదిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభ వేడుకలతోపాటు బాలల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 15వ తేదిన పుస్తక ప్రదర్శన తోపాటు నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు ఆకర్షితులవుతున్నారని అందువల్ల మాదకద్రవ్యాల పై అవగాహన మరియు పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతుందన్నారు. 16వ తేదిన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు హెచ్‌ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంగి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుకుంటూ స్వాతంత్ర్య పోరాటం మరియు జాతీయ స్వాతంత్ర్య సమరయోధుల పై ప్రముఖ వ్యక్తులు ప్రసంగిస్తారని తెలిపారు. 17వ తేదిన రాష్ట్రంలోని స్వాతంత్ర్య పోరాటం పై ప్రముఖులు మరియు స్థానికులు ప్రసంగిస్తారని తెలియజేశారు. 18న స్వాతంత్రోద్యమం పై విద్యార్థుల మధ్య వివిధ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగానే పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన, క్రీడలతోపాటు క్విజ్ పోటీలను కూడా నిర్వహిస్తామని తెలిపారు. 19న మహిళా దినోత్సవం నిర్వహించి అలాగే మహిళల యొక్క సాధికారత పై చర్చిస్తామన్నారు. 20వ తేదిన అక్షరాస్యత దినోత్సవం, డిజిటల్ లైబ్రరీ వినియోగం పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రదానం గావిస్తామన్నారు. కావునా ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 14వ తేదిలోపల వారి వారి పేర్లను స్థానిక శాఖ గ్రంథాలయంలో నమోదు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## పవిత్ర అక్షతలకు షోడశోప చారపూజ

**కర్నూలు విద్య, నవంబరు 10, ప్రభాతవార్త:** అక్షతలను దక్షిణాంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా ఉన్న 16 జిల్లాల ప్రతినిధులను ఈనెల 16వ తేది అందజేయబడతాయి. పూజా కార్యక్రమాలు మామిళ్లపల్లి రాజేష్‌శర్మ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ దక్షిణాంధ్రప్రాంత అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి ప్రాంత సహకార దర్శి ప్రాణేష్, ప్రాంత కోశాధికారి గూడ సుబ్రమణ్యం, ప్రాంత మాతృశక్తి సంయోజిత గౌరి విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, జిల్లా కార్యదర్శి మాగిళి భానుప్రకాష్, సహకార్యదర్శి గోవిందరాజు, జిల్లా మాతృశక్తి సంయోజిత జంపాల రాధిక, జిల్లా భజరంగ్‌దళ్ సంయోజక్ రాజేష్, విశ్వహిందూ పరిషత్ కర్నూలు నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి నగర కార్యదర్శి ఈపూరి నాగరాజు తదితరలు పాల్గొని పట్టణ పోలీస్‌స్టేషన్ దగ్గర నుండి శ్రీభరతమాత మందిరం రెవిన్యూ కాలనీ వరకు గొప్పశోభాయాత్ర జరిగింది. ఆలయానికి చేరుకున్న సమయంలో మాతృమూర్తులు దీపాలతో మంగళహారతులు చేసి మేళ తాళాలతో మంగళవాయిద్యాలతో శోభాయాత్రకు స్వాగతం పలికారు.

## కేంద్రం డబ్బుతో సొంత ప్రచారం..

:- తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం డబ్బు ఇస్తుంటే వైసిపి ప్రభుత్వం మాత్రం సొంత ప్రచారం చేసుకుంటుందని తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడిసె కృష్ణమ్మ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ ఫలాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం ఎందుకు తగ్గింది..కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో ఏపి రెండోస్థానం, రైతు ఆత్మహత్యల్లో మూడోస్థానంలో ఎందుకున్నాం అనే ఆత్మవిమర్శ పాలకులు చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం అందించే నిధులతో సొంతంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మురళీ, ఆదోని ముస్లిం మైనార్టీ నాయకుడు సాదిక్ వలి, రాఘవరెడ్డి, పెద్దతుంబళం శీను, నరసప్ప, బాబురావు, లక్ష్మీకాంతరెడ్డి, ఈరన్న తదితరులున్నారు.

## దాతల సహకారంతో గోశాలషెడ్డు నిర్మాణం



**మహానంది, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో దాతల సహకారంతో గోశాలషెడ్డును నిర్మించినట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నంద్యాల పొన్నాపురంకు చెందిన తిరుమలగౌడ్, కళావతమ్మ దాతల సహకారంతో సుమారు రూ.6లక్షల వ్యయంతో నూతనంగా గో నివాస షెడ్డును నిర్మించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. సుమారు 9 గోవులు ఒకేస్థలంలో ఉండి భక్తులకు దర్శనం ఇస్తుంది. అందులో భాగంగా పశుగ్రాసం గోమాతలకు ఇచ్చేందుకు టిక్కెట్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రత్యేక పూజా కార్య క్రమాలు అనంతరం సంప్రోక్షణ నిర్వహించారు.

## పార్టీ సమావేశానికి హాజరయిన ఫీల్డ్ అసిస్టెంట్



**పెద్దకడబూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించి వలసలు నివారించవలసిన ఫీల్డ్ అసిస్టెంట్ అధికార పార్టీ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి హాజరవడంపై పలు విమర్శలకు దారితీస్తుంది. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో బూత్ ఇంఛార్జ్‌లకు, గృహ సారథులకు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దొడ్డిమేకల ఫీల్డ్ అసిస్టెంట్ పార్టీ కార్యకర్తలా సమావేశంలో కనిపించారు. అక్కడున్నవారంతా ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై అవాక్కయ్యారు. కూలీలకు పనులు కల్పించడంలో లేనిశ్రద్ధ పార్టీ కార్యక్రమాలకు హాజరవడంలో ఉండడమేంటని పలువురు చర్చించుకుంటున్నారు.

## వలసల నివారణకై అధికారులు చర్యలు చేపట్టాలి



**ఆస్పరి, నవంబరు 10, ప్రభాతవార్త :** మండలంలో వివిధ గ్రామాల నుండి వ్యవసాయ రైతులు, కూలీలు వలసలు వెళుతున్నారని వలసల నివారణకై అధికారులు చర్యలు చేపట్టాలని మండలంలోని ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. శుక్రవారం ఆస్పరిలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపిటిసిలు నరసన్న, రహంతుల్లాలు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలకు లింకు రోడ్లు వేయాలన్నారు. సిపిడబ్ల్యు స్కీం ద్వారా ఆస్పరి మండలానికి మంచినీటి సరఫరా చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులను, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందించాలన్నారు. అనంతరం జడ్‌పిటిసి దొరబాబు మాట్లాడుతూ నాడు-నేడు కింద పాఠశాలల్లో పనులు జరుగుతున్నా తమ దృష్టికి తీసుకురాకపోవడం భాదాకరమని ఎంఈఓ రాజేంద్రప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరూరు, ఆస్పరి గ్రామాల్లో నాడు-నేడు పనుల కింద నిధులున్నా పాఠశాలల్లో పనులు జరగడం లేదని ఎంఈఓను నిలదీశారు. అలాగే ఉపాధి పథకం ద్వారా గ్రామాల్లో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలకు పనులు కల్పించడం లేదని, చేసిన పనులకు వేతనం రావడం లేదని ఏపిఓ చక్రవర్తిని అడిగారు. గ్రామ పంచాయతీలలో ప్రజలకు ఎదుర్కొంటున్న విద్యుత్, ఉపాధి తదితర అంశాలపై సంబంధిత అధికారుల ముందు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాణెమ్మ, సర్పంచ్‌లు శంకరమ్మ, హరికృష్ణ, తోయా జక్షప్ప, వైస్ ఎంపిపిలు లింగమ్మ, చంద్రకళ, ఎంపిటిసిలు రాధాకృష్ణ, మౌనిక, మల్లికార్జున, వీణారెడ్డి, లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నలు సబ్సిడీ కింద అందచేయండి

**మద్దికెర, నవంబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంట వేసుకోవడానికి జొన్నలు సబ్సిడీ కింద అందచేయాలని వ్యవసాయాధికారి రవిని కోరగా జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ప్రస్తుతం కందిపప్పు, శనగ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'వైసీపీ హయాంలో బలహీన వర్గాలకు పెద్దపీట - జడ్పీచైర్మెన్'



**కొలిమిగుండ్ల, నవంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీలకు పెద్దపీట వేస్తున్నారని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నావరు. శుక్రవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని గ్రామసచివాలయం-2 పరిధిలో ఎపి కి జగనే ఎందుకు కావాలంటే(వై ఎపి నీడ్ జగన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలం-2 పరిధిలో లబ్దిదారులకు అందిన సంక్షేమ పథకాల జాబితాను ప్రదర్శించారు. సుమారు రూ17కోట్లకు పైగా నిధులు వివిధ పథకాల రూపంలో లబ్దిదారుల ఖాతాల్లో జమ అయినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలు మొదలుకొని మంత్రులు, రాజ్యసభ సభ్యులు, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు తదితర అన్నింటా వెనుకబడిన వర్గాలకే ప్రాధాన్యత కల్పించడం దేశ చరిత్రలోనే జగనన్నకే సాధ్యమయ్యిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, సత్యాల్‌రెడ్డి, వైసీపీ యువనేత పేరం నందకిశోర్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, పులి ప్రకాశ్‌రెడ్డి, మొబ్బు శివరామిరెడ్డి, వైసీపీ నాయకులు బీగాల వెంకటసుబ్బయ్య, పేరం సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిపి జయరామక్రిష్ణ, బత్తుల మల్లేష్, కొలిమిగుండ్ల సర్పంచ్ శివ, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు బ్యాంకు రాజకీయం కోసం మాల మాదిగల మధ్య కుట్రకు ప్లాన్...

**ఆదోనిలీగల్, నవంబర్10, ప్రభాతవార్త;** ఓటు బ్యాంకు రాజకీయం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాల మాదిగల మధ్య కుటక్రు ప్లాన్ చేస్తుందని మాలమహానాడు ఆదోని డివిజన్ లీగల్ సలహాదారు అడ్వకేట్ దాసరి చంద్రయ్య ఆరోపించారు. మాదిగ దండోరా నాయకులు మందాకృష్ణ మాదిగ ఒత్తిడి మేరకు ఎస్సీ వర్గీకరణలో భాగంగా పీఎం నరేంద్రమోదీని ఆహ్వానించి హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప సభకు ప్లాన్ చేస్తున్నారన్నారు. ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేయాలని, అందులో ముఖ్య అంశంగా ఎస్సీ కుల వర్గీకరణను తీసుకొని వచ్చే శీతాకాల సమావేశ బడ్జెట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టించాలనే పన్నాగం పన్నుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి యావత్తు మాల సమాజం సమిష్టిగా ఈ విశ్వరూప సభ సన్నాగాన్ని బాహాటం చేయాలన్నారు. కేవలం ఎస్సీల ఓట్లు దండుకోవడానికి ఈ కుట్ర రాజకీయాలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని మాల కులస్తులకు ్తయిరేకంగా మాదిగ దండోరా ఒక పక్క, వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు మరో పక్క హైదరాబాద్‌లో అనేకసభలు, సమావేశాలు నిర్వహిస్తున్న దాకలాలు చూస్తున్నామన్నారు.

## హైదరాబాద్ విశ్వరూప మహాసభకు బయలుదేరిన మాదిగలు

- తాడోపేడో తేల్చుకుందాం- ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆదోనిలీగల్, నవంబర్10, ప్రభాతవార్త;** ఎన్నో సంవత్సరాల మాదిగ, ఉప కులాల రిజర్వేషన్‌ల కోసం పోరాటం చేసి చేసి అలసిపోయింఆమని, నేడు 11వ తేదీన హైదరాబాద్ నగరంలో జరిగే భారీ విశ్వరూప మహాసభకు ప్రతి ఎస్సీ కులం సోదరులు తరలిరావాలని ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి జగన్‌మాదిగ, జిల్లా కో కన్వీనర్ గిద్దయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవార మాదిగ ఉప కులాల పోస్టర్‌లను అతికిస్తూ మాట్లాడారు. రాత్రి ఆదోని నుంచి వారు వేలాదిమందితో హైదరాబాద్ మందాకృష్ణ ఆధ్వర్యంలో జరిగే విశ్వరూప మహాసభకు బయలుదేరారు.

## మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం

**హొళగుంద, నవంబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ఆనంద్ లోకదల్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఈఓలు, ఆర్‌బికె సిబ్బంది, ఎంపిఈఓ, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు, వరి నష్టం ఏదైనా ఉంటే వాటి గురించి ఆర్‌బికె సిబ్బందిని హెచ్చరించినట్లు తెలిపారు. రైతులకు ఈక్రాప్ సర్టిఫికేట్లు, ఫిజికల్ అక్నాలెడ్జ్‌లను పంపిణీ చేశారు. ఆర్‌బికెలో రైతులకు ఎరువు లభ్యత గురించి వివరించడం జరిగిందన్నారు. రైతులకు అధిక వర్షాల వల్ల నష్టం జరిగితే ఏ పంటకు నష్టం జరిగిందో ఆర్‌బికెలో నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లికార్జున, వైసిపి సీనియర్ నాయకులు శేషప్ప, పిఏసిఎస్ చైర్మన్ ఎం మల్లికార్జునతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రబీలో వరి పంట సాగుచేయవద్దు

**కోవెలకుంట్ల, నవంబరు 10, ప్రభాతవార్త:** కోవెలకుంట్ల మండలంలోని రైతులకు తెలియజేయడం ఏమనగా ఎస్ఆర్‌బిసి కుందూ లిఫ్ట్ పరివాహక ఆయకట్టు రైతులకు తెలియజేయడమేమనగా ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు వలన రిజర్వాయర్‌లలో నీటి లభ్యత అధారంగా గరిష్టంగా డిసెంబరు 15 నుండి 31 వరకు వారబంధి పద్దతిలో నీటి విడుదల జరుగునని ఇరిగేషన్ శాఖ వారు తెలియజేయుచున్నారు. మండల రైతులు రబీనందు వరి పంట సాగుచేయవద్దని వ్యవసాయశాఖ ద్వారా తెలియజేయడమైంది. వరి పంట బదులు వీలైతే అరుతడి పంటలైన మినుము, పెసర, కొర్ర వంటి పంటలు సాగుచేయాలని వ్యవసాయశాఖ ద్వారా తెలియజేయడమైంది.

# మండలంలో ప్రచారం ముమ్మరం చేసిన రాజకీయ పార్టీలు



**బేతంచెర్ల, నవంబం10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అటు అధికార పార్టీకి, ఇటు ప్రతిపక్ష పార్టీకి ఈ ఎన్నికలు తాడోపేడో మాదిరిగా మారడంతో ఎన్నికల నగారాకు ఐదు నెలల ముందే ఇరు పార్టీలు వారి వారి కార్యక్రమాల పేర్లతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పార్టీ వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం పేరుతో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి రోజు కొన్ని గ్రామాల్లో తిరుగుతూ ముమ్మర ప్రచారం కొనసాగిస్తున్నారు. అలాగే నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి పట్టణంలోని వివిధ కాలనీల్లో ఇదే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో ముమ్మరంగానే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇక ప్రతిపక్ష పార్టీ అయిన టీడీపీ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం నాయకులతోపాటు కార్యకర్తలకు ప్రతిష్ఠగా మారడంతో పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య రోజుకొక గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. వీలునప్పుడు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి రాత్రివేళల్లో సైతం కార్యక్రమాలకు హాజరై ప్రజల్లోకి పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ మేనిఫెస్టో తీసుకువెళ్లేందుకు ముమ్మరం ప్రయత్నం కొనసాగిస్తున్నారు. అలాగే పట్టణంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి రోజు ఒకట్రెండు వార్డుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వీరితోపాటు బూత్‌లెవల్ ఇన్‌చార్జ్‌లంటూ యాప్‌ల ద్వారా ప్రచారాన్ని కొనసాగించాలని పార్టీ ఆదేశించడంతో కిందిస్థాయి కార్యకర్తలు సైతం తాము చేసే ప్రచారం అందరికన్నా ఎక్కువగా ఉండాలనే ఉద్దేశ్యంతో పోటాపోటీగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. దీనికితోడు నాయకులు వారి వారి వీధుల్లో యాప్ ద్వారా చేస్తున్న ప్రచార సరళి శాతాన్ని వెల్లడిస్తుండడంతో మరింత పోటీపడి ప్రచారాన్ని కొనసాగిస్తుండడం ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తుంది. ఏది ఏమైనా అంచనా మేరకు ఐదు నెలలకు నోటిఫికేషన్ వస్తుందని భావిస్తుండగానే రాజకీయ పార్టీల ప్రచారం రోజు రోజుకు ఊపందుకుంటుందని చెప్పక తప్పదు.



## పేదలకు అందుబాటులో ఔషదాలు



**నంద్యాల క్రైం నవంబరు 10, ప్రభాతవార్త:** పేదలకు అందుబాటు ధరలో నాణ్యమైన ఔషదాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జనరిక్ మందుల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమె ్మల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, తెలిపారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల రోడ్డు సమీపంలోని రైతునగర్‌లో శుక్రవారం ప్రధానమంత్రి భారతీయ జన ఔషదకేంద్రాని ప్రారంభిస్తు మాట్లాడారు. జనరిక్ ఔషదాలకు ప్రజలు ఎటువంటి అపోహాలకు గురికారాదని మారె ్కట్ నందు లభ్యమయ్యే బ్రాండెడ్ మందులతో సమానంగా వీటితయారీ ఉంటుందని జనరిక్ మందుల ధరలు మారె ్కట్ మందులతో పోలిస్తే 90 శాతం వరకు తక్కువ ధరలు లభిస్తాయని తెలిపారు. జనరిక్ మందులు ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, జాకీర్ వుశేన్ అనిల్ అమృతరాజు, రత్నబాబు చౌదరి, సాయిరాంరెడ్డి నాగేశ్వర్‌రావు, నరసింహులు, జనరిక్ మెడికల్ స్టోర్ వారు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**నంద్యాల విద్య, నవంబరు 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో గుండెపోటుతో మరో ఉపాధ్యాయుడు మృతిచెందడం శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు స్కూల్ అసిస్టెంట్ లెక్కల సబ్జెక్టును బోధిస్తున్న భాస్కర్‌రెడ్డి (51)గుండెపోటుతో మరణించారు. సెంకడరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా గోస్పాడులో పనిచేశారు. యల్లావత్తుల స్కూల్‌లో స్కూల్ అసిస్టెంటుగా 9 సంవత్సరాలు, పోలూరు జిల్లా పరిషత్ స్కూల్‌లో 9 సంవత ్సరాలు పనిచేశారు. ప్రస్తుతం తలముడిపి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో లెక్కల సబ్జెక్టు బోధిస్తున్నారు. శుక్రవారం అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మంచిఉపాధ్యాయుడుగా పిల్లలకు విద్యాబోధన నేర్పించి ఎనో ్న సంస్కరణలు చేపట్టారని తోటి ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఒత్తిడికారణంఅ ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## మైక్రో బయాలజీ మరియు పెథాలజి ల్యాబ్ సేవలు ప్రారంభం



**కర్నూలు అర్బన్, నవంబరు 10, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని న్యూడైగ్నోస్టిక్ బ్లాక్‌లో మైక్రోబయలాజీ మరియు పెథాలజి ల్యాబ్ సేవలు ప్రారంభిచినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి రంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలోని నూతన ల్యాబ్ ద్వారా రోగులకు రక్త పరీక్షలు చాల సులభతరంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఒకేచోట రక్తపరీక్షలు, సిటిస్కానింగ్, ఎక్స్‌రే, ఇతర పరీక్షలు నిర్వహించడం ద్వారా పెషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. త్వరలో బయోకెమిస్ట్రి, బ్లడ్‌బ్యాంక్ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎం డా.వెంకటేశ్వర్ డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనళిని, మైక్రోబయాలజీ హెచ్ఓడి డా.రేణుఖాదేవి, పెథలాజి హెచ్ఓడి ఆర్ఎంఓ డా.వెంకటరమణ, అడ్మిస్ట్రేటర్ డా.శివబాలనాగంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష ఫీజు గడువు పెంపు



**నంద్యాల విద్య, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 2024 మార్చిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఇందుకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టరు దేవేందర్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. నేటితో ముగియాల్సిన పరీక్షఫీజు గడువును ఈనెల 20వ తేది వరకు ఎలాంటి అలస్య రుసుం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించడానికి అన్‌లైన్ అప్లికేషన్ సబ్మిట్ చేయడానికి అదేశాలు జారీచేశారు. రూ.50ల అలస్యరుసుంతో ఈనెల 21 నుంచి 25వ తేది వరకు, రూ.200ల అలస్యంతో ఈనెల 26 నుంచి ఈనెల 30 వరకు, రూ.500ల అలస్యరుసుంతో డిసె ంబరు 1వ తేది నుండి 5వ తేదికు పెంచుతూ అదేశాలు జారీచేశారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల ఫీజులను అన్‌లైన్ ద్వారా చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును బాగుపరచాలని ఆయన అదేశించారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి భూముల పరిశీలన



**పెద్దకడబూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గవిగట్టు గ్రామ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిరాణానికి సేకరించిన భూములు, వాటికి సంబంధించిన రికార్డులను జెసి నారపురెడ్డి మౌర్య శుక్రవారం పరిశీలించారు. జెసితో పాటు సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, తహశీల్దార్ వీరేంద్రగౌడ్, సర్వేయర్ తేజశ్విని, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు. రైల్వేగేటు వద్ద చుట్టుపక్కల భూములకు చెందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేకరించిన భూముల రైతులకుపరిహారం బ్రిడ్జి నిర్మాణ పనులు సంబంధించిన వివరాలు సేకరించారు. రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా చూడాలన్నారు. భూములకు చెందిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## డిప్లొమో ఇన్ పారమెడికల్ మిగిలిన ఖాళీల కొరకు ధరఖాస్తులు

**కర్నూలు అర్బన్, నవంబరు 10, ప్రభాతవార్త:** 2023-24 సంవత ్సరానికి డిప్లొమో ఇన్ పారామెడికల్ కోర్సులకు మిగిలిన ఖాళీలు పూర్తిచేయడానికి కౌన్సిలింగ్ నిర్వహించిన కర్నూలు వైద ్యకళాశాల నందు 14-11-2023వ తేది ఉదయం 10 కర్నూలు మెడికల్ కళాశాలలో వున్న న్యూ అడిటోరియం నందు కౌన్సిలింగ్ జరుపుతున్నట్లుగా డా.పి సుధాకర్ కర్నూలు వైద్యకళాశాల కర్నూలు వారు ఒక ప్రకటనలో తెలిపారు. కావునా అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు హాజరుకావాల్సిందిగా తెలియజేవారు.

## సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్ళుగా సీఎం జగన్ ప్రజారంజక పాలన

### - ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి



**గోనెగండ్ల నవంబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని 3సచివాలయంలో పదవ రోజు గడప గడప మన ప్రభు త్వం కార్యక్రమంలో పేదల సంక్షమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని ఎమ్మిగనూరు నిమోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్లలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన అబ్ధిని వివరించారు. పెత్తందార కోసం టీడీపీ అధినేత చంద్రబాబు పనిచేస్తే పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గోనెగండ్లలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం రూ.2.50కోట్లు మంజూరు చేసిందని, ఆ పనులు ఇప్పటికే ప్రారంబమయ్యాయని తెలిపారు. పనులు పూర్తియితే ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇస్తారని తెలిపారు. అలాగే గ్రామంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, మారె ్కట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూరు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, యాసిన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మరో అవకాశం ఇవ్వండి... మరింత అభివృద్ధి సాధ్య పడుతుంది



**ఆదోనిటౌన్, నవంబర్10, ప్రభాతవార్త;** మరొక అవకాశం జగనన్నకు ఇస్తే మరింత అభివృద్ధి సాధ్య పడుతుందని, సంక్షేమం, పరిపాలనాదక్షత, జీడీపీ రేటింగ్‌లో రాష్ట్రానికి మొదటిస్థానం సంపాదించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని జేసీఎస్ కన్వీనర్ మధుసూదనశర్మ, ఆదోని పట్టణాధ్యక్షులు దేవా, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న నాడు-నేడు పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకుందన్నారు. జగనన్న దిశ చట్టాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకొని శక్తి అనే చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. జగనన్న ఇంటింటికి రేషన్ డోర్ డెలివరీని ఆమ్ ఆద్మి పార్టీ పంజాబ్, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. జగనన్న వలంటీర్, గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థని కేరళ ప్రభుత్వం అమలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న అమ్మ ఒడిని స్ఫూర్తిగా తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్రంలో అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. జగనన్న చేసిన రైతు భరోసా కేంద్రాల తరహాలోనే కేరళలో ఆ ప్రభుత్వం ఈ విధానాలను అమలుపరిచేందుకు సిద్ధమవుతోందన్నారు. ఆర్‌బీకేల పనితీరుపై అధ్యయనం చేస్తోందని, ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి పరిశీలన చేస్తోందన్నారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే సంక్షేమ పథకాలు, అభివృద్ధే ప్రజల ముంగిటకే విద్య, వైద్యం, ఆరోగ్యం అందించేందుకేనని ఈ సందర్భంగా జయమనోజ్‌రెడ్డి తెలియజేశరు. అంతకముందు సచివాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణాధ్యక్షులు దేవా, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, మాజీ మున్సిపల్ వైస చైర్మన్ అల్తాఫ్ మహ్మద్‌స్వామి, ఖాదర్, వార్డు కౌన్సిలర్ వసీం, మారుతి, లాలుబాషా, ఖాదర్, సింహం నాగేంద్ర, బాలాజీ, రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రధాత జగనన్నే మనకు కావాలి..



**కోసిగి, నవంబరు 10, ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ది, సంక్షేమ అందించి సంక్షేమ ప్రధాతగా నిరుపేదల గుండెల్లో నిలిచిన జగనన్నే మళ్లీ రాష్ట్రానికి కావాలని ప్రజలు కోరుతున్నారని మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు.. శుక్రవారం కోసిగిలోని మొదటి, రెండో సచివాలయాల పరిధిలో మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా మండల పార్టీ అధ్యక్షులు బెట్టన్నగౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు.. ఈ సందర్భంగా మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించి వారి మద్దతు తీసుకున్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో దేశంలో ఏ ప్రభుత్వం అందించని సంక్షేమ పథకాలను సాచ్యురేషన్ పద్దతిలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందన్నారు.. ఒక్కొక్క గ్రామంలో చూస్తే సంక్షేమం, అభివృద్ధి పథకాలకు సంబందించి కోట్లాది రూపాయిల ఖర్చు చేసిందని అందుకే మళీ, మళ్లీ రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరారు.. పథకాలన్నీ పార్టీలకు అతీతంగా ఎక్కడ ఎటువంటి లంచాలకు తావు లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు.. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి అండగా నిలబడి అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు.. విద్య, వైద్యం, అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలను తీసుకువచ్చి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచి విద్యను అందించిన ఘనత కూడా జగనన్నదే నన్నారు.. వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు.. అనంతరం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందించిన లబ్ది వివరాల డిజిటల్ బోర్డును, వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ది పనుల ద్వారా సచివాలయాలకు అందిన నిధులు వివరాలను రూపొందించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు.. అంతకు ముందు పలు కాసం గడ్డ ప్రాంతంలో నాయకులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.. అలాగే మా నమ్మకం నీవే జగనన్న అంటూ నినాదాలు చేసారు.. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్‌స్వామి, బుల్లి నరసింహులు, కాల్వ లక్ష్మయ్య, చూడి బసిరెడ్డి, నాడిగేని నాగరాజు, సంజిపోగు రాజేష్, పందికోన నాగేష్, ఎరుకల లక్ష్మన్న, పాల్గొన్నారు..

## రాక్షస పాలనకు అంతమొందించాలి



**ఆళ్లగడ్డ, నవంబరు 10, ప్రభాతవార్త:** జనసేన బలోపేతంతోనే రాక్షస పాలనను అంతమొందించవచ్చని మార్పుకోసమే జనసేన పార్టీలో చేరడం జరిగిందని ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మహాలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ నాయకులు అధ్వర్యంలో శిరివెళ్ల నుండి ఇరిగెల రాంపుల్లారెడ్డికి బైకు రా ్యలీలో ఘనస్వాగతం పలికారు. ఈసమావేశానికి కర్నూలు ఉమ్మడి జిల్లాల జనసేన అద్యక్షులు సురేష్‌బాబు హాజరయి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలనే సంకల్పంతో ఇరిగెల సోదరులు జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. జనసేన పార్టీ విధి విధానాలను గ్రామస్థాయిలో తీసుకెళ్లే దిశలో నాయకులు, కార్యకర్తలు ఏవరికి భయపడాల్సిన అవసరం లేదని అండగా రాంపుల్లారెడ్డి ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నా అభిమానులందరు సహకరించాలని కోరారు. ఆళ్లగడ్డలో గతం నుండి రెండువర్గాల మధ్య, రెండు కుటుంబాల ద్వారా పరిపాలన సాగుతుందన్నారు. రెండువర్గా ్గలు అధికారాన్ని అడ్డు పెట్టుకొని అన్ని విధాల దోచుకున్నారన్నారు. చివరికి అంగన్ వాడీ అయా పోస్టులు కూడ అమ్ముకున్నారని విమర్శించారు. బస్సు యాత్రల పేరుతో ప్రచారం చేసుకుంటున్నారే తప్పా రాయలసీమలో ఆయకట్టు నీటి సమస్య అధికంగా ఉన్నా వాటిని పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. గత మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి పేరుకు దళితులకు ఇచ్చారు కానీ ఆయనను కుర్చీలో కూడ కూర్చోనివ్వకుండా వైసీపీ నాయకులే పరిపాలన సాగించారన్నారు. ఇదేనా సామాజిక పరిపాలన అని అన్నారు. ఆళ్లగడ్డలో మార్పుకోసమే జనసేనలో చేరడం జరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మార్పుకోసం ధైర్యంగా ముందుకు సాగే నాయకుడన్నారు. ఆళ ్లగడ్డలో మోసాలు, దౌర్జాన్యాలు జరుగుతున్నా వీటిపై సిఎంకు ఫిర్యాదు చేసినా ఆయన కూడ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. ఆళ్లగడ్డలో రెండు వర్గాల పాలన గురించి ప్రజలు విసిగిపోయారని మార్పుకోసం జనసేన జెండాను ఎగురవేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. టిడిపి జనసేన పొత్తులపై సందేహాలు నివృత్తిచేయడానికే వైకాపాను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అదేశాల మేరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం జనసేనపార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇరిగెల నారాయణరెడ్డి, జనసేన పార్టీ ఆళ్లగడ్డ ఇంచార్జీ ఎం మల్లయ్య, ఇతర జిల్లా నాయకులు, ఇరిగెల బ్రదర్స్, ఆళ ్లగడ్డ నియోజకవర్గ నాయకులు అన్ని మండలాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరంపై దాడులు



**ఆదోనిటౌన్, నవంబర్10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని గువ్వమ్మ సందుకొండ ప్రాంతంలో శుక్రవారం నాటుసారా తయారీ స్థావరంపై దాడులు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. నాటుసారా తయారీ చేస్తున్న బోయ శ్రీనివాస్, బోయ శివ, బుడ్డి తిమ్మప్ప అనే వ్యక్తులు సారా బట్టి వద్ద సారా తయారీ చేస్తుండగా గుర్తించి వారిని పట్టుకునే సమయంలో పరారయ్యారన్నారు. వారిని వెంబడించగా అందులో ఇద్దరిని అరెస్టు చేసి అక్కడే ఉన్న 600 లీటర్లబెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. సారా క్యాన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముగ్గురిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులోల సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డీఈఓ ఆకస్మిక తనిఖీ



**గడివేముల, నవంబర్10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ స్కూల్‌ను శుక్రవారంనాడు డీఈఓ కె.సుధాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా జెడ్పీహెచ్ఎస్ గడివేముల పాఠశాలలో స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. అలాగే హెచ్ఎం విక్టర్ ఇమ్మానియేల్ అటెండెన్స్ రిజిస్టర్‌లో ఆన్ డ్యూటీ ని మార్కు చేయడంపై డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే డీజీ లాకర్ యాప్ గురించి వివరించారు.

## ఉచితంగా శివమాలధారణ వస్త్రాలు అందిస్తున్నాం - ఈఓ



**మహానంది, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా శివమాలధారణ చేసే దీక్ష పరులకు ఉచితంగా వస్త్రాలు, మాలలు ఇస్తున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పవన్‌కుమార్ మాధవీ దంపతులు మరియు నాగేంద్ర, లావణ్య దంపతులు సుమారు రూ.50 వేలు విలువగల వస్త్రాలు, మాలలు ఉచితంగా ఇచ్చినట్లు ఆలయ అధికా రులు తెలిపారు. అనంతరం వాటిని దీక్షాదారులకు ఉచితంగా అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ముఖ్య అర్చకులు రాజరత్తయ్యబాబు ఉన్నారు.

## బాణాసంచ దుకాణాల ఏర్పాటును పరిశీలించిన డియస్పీ



**నందికొట్కూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని నంద్యాల రోడ్డులో బాణాసంచ దుకాణాల ఏర్పాట్లను ఆత్మకూరు డియస్పీ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ అనుమతుల మేరకు లైసెన్సులు పొందిన వారు మాత్రమే అమ్మకాలు చేయాలని ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచ సామాగ్రిని నిల్వ ఉంచితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. విజయబాస్కర్, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమం



**చాగలమర్రి, నవంబం10, ప్రభాతవార్త:** గడప గడపకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డికి సర్పంచ్ మౌలిబాషా, ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామగురివిరెడ్డి, వైపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఎంపిటిసి పత్తి నారాయణ, శేషు రమేష్, లక్ష్మికాంతరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తబ్బిబ్బు పవన్(బాబు), రామకృష్ణారెడ్డి, రవి శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పాములేటి, బయన్న, ఎంపిడివో మహబూబ్ దౌలా, డీటీ విజయ్‌కుమార్, ఏవో రంగనేతాజీ, ఏఈలు జగ్గయ్య, కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఏపీవో నిర్మల, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.సి.ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే శిల్పా



**వెలుగోడు, నవంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా నిర్మించిన సి.హెచ్.సి.ప్రభుత్వ ఆస్పత్రిని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రోగులతో మాట్లాడి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అంధించాలని, అలాగే ఆస్పత్రికి ఓపి.లు ఎన్నివస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. దీంతో డా.వేణుగోపాల్ మాట్లాడుతు దాదాపు రోజుకు 250 ఓపిలు వస్తున్నాయని, ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ళకుండా అన్ని చికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం కాన్పు అయిన ఇద్దరు మహిళలకు ఎమ్మెల్యే కొంత నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైకాపా నాయకుడు టి.బాషాను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారులకు హెచ్ఆర్‌సి నోటీసులు జారీ

### -ఈనెల 16న మానవహక్కుల కమిషన్ ముందు హాజరుకావాలని ఆదేశాలు



**నంద్యాల విద్య, నవంబరు 10, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని విద్యాశాఖాధికారులకు మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీచేస్తు ఈనెల 16న హాజరుకావాలని అదేశాలు జారీచేస్తు ఉత్తర్వులు జారీ అయినట్లు బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్, బాధితుడు ఫిజికల్ సైన్స్ ఉపాధా ్యయుడు కోడూరు వెంకటరెడ్డిలు తెలిపారు. వివరాల మేరకు ఫిజికల్ సైన్స్ టీచరు ఉపాధా ్యయుడుగా పనిచేస్తు ఆగష్టు 2020 31వ తేదిన పదవివిరమణ చేశారు. 37 నెలల జీతాలు, అరియర్స్ దాదాపు రూ.35 లక్షల పెన్షన్ బెనిఫిట్‌తో పాటు పెన్షన్ కూడ మంజూరు చేయకుండా విద్యాశాఖాధికారులు వేదిస్తున్న వైనంపై సెపె ్టంబరు 22న మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదుకు స్పందించిన మానవ హక్కుల సంఘం ఈనెల 16న విద్యాశాఖాధికారులు హాజరుకావాలని ఇందుకు సంబంధించిన అన్ని రికార్డులను రిజిష్టలను అధారాలు తీసుకురావాలని అదేశించినట్లు వారు తెలిపారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈఓ



**మిడుతూరు, నవంబర్10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని జెడ్పీ, కస్తూర్బా, మోడల్ పాఠశాలలను శుక్రవారం డీఈఓ సుధాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ పాఠశాలలోని విద్యార్థుల విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డీజీ లాకర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీనాథ్, రామిరెడ్డి, లక్ష్మినారాయణ, శివ, నాగిరెడ్డి, సలీం, సీఆర్‌పీ రమణ తదితరులు పాల్గొన్నారు.